బండి రావడానికి యింకో అరగంట వ్యవధి ఉన్నది, కాస్సేపు నడుము వాలిస్తే బావుండు ననిపించింది. పడుకోడానికి కనువైన చోటు రెండవ తరగతి మొదటి తరగతి వెయిటింగు రూము మాత్రమే, మూడవ తరగతి ప్రయాణికుల హాలు ఒక చిన్న చేపల మార్కెట్టువలె ఉంటుంది ఏ వూరైనా అంతే. ఎక్కడ అరటి తొక్క అక్కడే ఉండగా చిత్ర విచిత్రమైన వస్తు జాలాలతో ఆ పరిసరాల లోని అపరిశుభ్రతవంతా ప్రోగుచేసుకొని ఉంటుంది అక్కడెలా పడుకోవడం? మూడవ తరగతి ప్రయాణీకుడు డెప్పుడూ చులకనే అంచేత ఉన్నచోటనే ఆ చిన్న చెక్కమీదే అలా వెనక్కి ఒరిగాను, నిద్రచోటు నెరుగదు; ఆకలి రుచినెరగదు గదా? బాగా నిద్ర పట్టింది. ఎప్పుడు వచ్చి నిలిచినదో బండి తెలి యదు, గబగబా లేచి కన్పించిన పెట్టెలో చొరబడ్డాను; దైవానుగ్రహమువలన కొంచెం పల్చగానే ఉన్నారందులో. కూర్చున్న రెండు మూడు నిమిషాల కల్లా బండి కదిలినది: అక్కడినుండి రైలు అతి నెమ్మదిగా నడుస్తున్నది, పట్టాలు తప్పినా ప్రాణ భయమాత్రము ఉండదు: మెల్లిగా చోటు చేసుకొని కిటికీవైపు తలవాల్చుకొని పడుకొన్నాను: గంటన్నర ప్రయాణమైనా రెండు గంటలవుతుంది రైలు వెళ్ళడానికి ఆలోగా మరో చిన్న కునుకైనా చాలనుకొన్నాను.

పడుకొన్నాను గానీ నిద్రపట్టలేదు. వెన్నెల్లో ప్రకృతి ఎంతో రమ్యంగా వున్నది. ఆలా కన్పించే పచ్చని పొలాలవైపు చూస్తుండగానే నాకి కుక్క జ్ఞప్తికి వచ్చినది, పాపం! ఆ పూట అన్నం పొట్లము కొనిపెట్టాను. రోజూ అన్నము పెట్టే వాళ్ళెవరు? దాన్నికూడ పిలుచుకొని వచ్చివుంటే బావుండేదనుకొన్నాను; రైల్లో కుక్కను ఎక్కించక పోయినా ప్రత్యేకంగా పెట్టెలో ఎక్కించి వుండ వచ్చు, పోనీ డబ్బులు పోతేనేం, రూపాయో రెండు రూపాయలో తీసుకొని ఉం టాడు. చిటికెవేసి ఉంటే అది బండెక్కి ఉండేదేమో! వచ్చేటప్పుడు దాన్నిగురించి అనుకొనే వ్యవధి కూడా లేకపోయినది. ఒక్కొక్క కుక్కను రూపాయనుండి వెయ్యి రూపాయల వరకూ కొనేవారున్న ఈ రోజుల్లో ఉచితముగా లభించిన బాగి లాన్నీ, అంతులోనూ ఎంతో ప్రేమనూ, కృతజ్ఞతనూ చాటిన కుక్కపిల్లను

